సక్కుబాయి చరిత్రము ద్విపద

1251
8947

వేదాంతగ్రంథములు

వింతల మారి వీరమ్మ



ఈ గ్రంథము ప్రతి స్త్రీయును చదువ దగినది.

వెల 0-6-0, వి. పి. గా 0-8-0

☞ వలయువారు హిందూసుందరి మేనేజరు. కంతేరు, కృష్ణా జిల్లా అని వ్రాయవలెను.

సక్కుబాయి చరిత్రము ద్విపద





ప్రథమాశ్వాసము.



శ్రీ మనోనాథునా శ్రితజనోద్ధారు।
కామకోటి స్వరూపు కౌస్తువా భరణు।
శ్రీహరి నామది చింతించిచాల।
యాహరు త్రిపురారి సతిభక్తి గొలచి।
జలజోద్భవుని బాల సన్నుతుల్ జేసి।
కలుముల చెలిపాద కమలముల్ దలచి।
కడుభక్తినంబికా కాంత కొరంగి।
విడునక వాణి పుస్తకపాణి వేడి।
విఘ్నముల్ దొలగింప వివిధార్చనముల।
విఘ్నేశుపాదముల్ వేడుకగొలచి।
సంస్కృతాంధ్రకవీంద్ర సంఘంబుగొలచి।
సంస్కార మొసగు సత్ గురుని నుతించి।
ఘనమయిన సక్కుబాయను సాధ్వీచరిత।
ఘనులు మెచ్చగ ద్విపద గావింప దలచి।
నీదయ నమ్మి నే నిది వేడు చుంటి।

వాదమేలరక్షృతి షరదగయుతోనుమా।
దానవకులశిక్ష తాపసనుత।
గానవాద వినోద కరినాథ వరద।
భువననిర్మిత దేవ బుధజనభావ।
భవనాశసర్వేశ పరమార్థసార।
మాధవగోవింద మదనారివినుత।
వేదాంతవేద్య శ్రీ వేణుగోపాల।
నీకర్పితంబుగా నేజేయునట్టి।
యీకథాక్రమమెల్ల నీ వినుమయ్య।
శ్రీకరంబై భువి జెలువారునట్టి।
పాలికటంబుగ కృష్ణవేణీతీరమున।
అఖిలసంపదలకాకరమై జెలంగు।
నిఖిలసూరిజనంబు నిలయమైయొప్పు।
కరవీరమనియెడు పురవరంబొకటి।
ధరణిమొల్లనూలు తీసుచనొప్పి।
నలకాపురముకన్న నధిక వైభవము।
వెలయుచునుండు నవ్వీట నెవ్వేళ।
కోటి సూర్యులకన్న కోమరొప్పుచున్న
కోటలు కుడ్యముల్ కొత్తళంబులును।
మాణిక్య ఖచితమౌ మండపంబులును।
యున్నతహర్మ్యములచే సముఖపందిళ్లు।

పచ్చలతోరణ పఙ్క్తులతో నొప్పి।
నచ్చమౌకర్పూర మలరుదీపములు।
మేటియవు పుష్ప వాటికలచే మించు।
వాటమౌయుద్యాన వనములుమరియు।
కమనీయమైయొప్పు కాసారములును।
విమలోదకంబుచే వెలయుచు నుండు।
ఐరావతంబులై ననుధిఃఖరించు।
మేరుసన్నిభములై మెలగుకరులు।
భానురథంబువా రువములనయిన।
మానకయోషించు మహితురంగములు।
చతురాస్యునయిన మెచ్చనియట్టి ద్విజులు।
యతులపరాక్రమ వంతులై నృపులు।
ధనపతిమించిన దనువైశ్యవరులు।
యనయంబు కృషి జేయు నట్టిశూద్రులును।
వెలయు నప్పురియందు విప్రుడొక్కరుడు।
సల్లలితంబగు పుణ్యా నంగతుల్ మాని।
సంసారబంధ విస్తారంబు చేత।
కంసారికలనైన్ను బిలువనివాడు।
నాతనిపత్నియు నట్టిదై యుండు।
సుతుడొక్కరుండుండు సుగుణహీనుండు।
యిట్టికుటుంబము నింపొందనెంతొ।

పట్టుగ వైకుంఠ పదవిని జేర్ప।
భువి నుద యించెనో చెలువొప్పవనగ।
శ్రీవిమల గుణఖని పరగంగసక్క।
బాయి యనెడుపేర బరగెడుసాధ్వి।
బాయక యాసుతు భార్యయై యొప్పె
మాయింతి శ్రీదేవి యను కుంటిమేని।
మాయ లెరుంగక మహినొప్పచుండు।
మాకొమ్మ భారతి యని యంటిమేని।
మాకోని తలవాకిట నుండదెపుడు।
మావంతి గమన శైలజయంటిమేని।
మావంతశూక భూషణ భార్యగాదు।
మాలేమసౌందర్య మలవియే యెంచ।
బాలలకెల్ల మేల్బంతియా యింతి।
మొసగునీలపు సకుల్ మించిసకురులు।
పరిపూర్ణ కళసోము బడలించుమోము।
తిలపుష్ప మునకన్న తీరునాశికము।
నలినాస్త్రి విలుహాయల్ నవ్వుకన్బొమలు।
హరిణంబులజయించు నయనలసంచు।
మొసగుటద్దముబోలు మించుచెక్కిళ్లు।
యెలకుబింబములీవి యెలరించుమోవి।
చలువశ్రీ కారముల్ చెలియకర్ణములు।

మృదుపల్లవంబులు మాశివహస్తములు।
చెలువయిన నీలంపు చికిరిరజంపు।
సొరవడితో బోరు నువిసి నూగారు।
పసుపున నకనక బసుపేద నడుము।
వసుధసింగములతో వాదించగాను।
నిసుగ తిన్నెలబోలు నెసగు పిరుందు।
నంటి కంబములకీ డగునట్టితొడలు।
మరుని నిశ్వాసల సామ్యంబు జెంఘికలు।
కెందమ్మి రేకులగేరు పాదములు।
సందంబు తాజేల్ల నడుము మీాగాళ్లు।
ఘనితకు నివియెల్ల వర్ణసగాను।
మనమునసే కొంత మాత్ర మెంచితిని।
అఖిలవిద్యాలయుండు యతివదా దేరి।
నిఖిలంబెరింగియూ యింతియు బరగ।
తనయిష్ట దయివంబు తగకృష్ణుడనుచు।
యనన్యలేని భక్తిచే నెపుడెంచు చుండు।
మమకారములచేత మత్తులై యున్న।
మామయత్తనుజూచి మదినిట్లు దలచె।
యేలనోవీరికీ బాలిశత్వంబు।
చాలునుయీజాలి చాలించరేమి।
తలిదండ్రు లెవ్వరు తనయు లెవ్వారు।

కలవంటిమాయ నిక్కముగాదలంప।
పుత్రమిత్రాదులు బుద్బుదప్రాయ।
సూత్రమంతియెముక్తి మార్గంబుగాదు।
కాయము స్థిరమని కడగాన లేక।
మాయకసంసార బద్ధులైకోర్కె।
మదిలోనగల్గికామక్రోధ లోభ।
మద మోహమత్సర మాంద్యంబుచేత।
మదమత్తులగుచు దుర్మార్గులయ్యెదరు।
ముదమున భువిలోని మూర్ఖమానవులు।
యనితన మదినెంచి హాశ్చర్యమునను.
వనజాక్షి చింతించు వారలకొరకు।
మగనితో మెదిరించి మగువయెన్నడును।
తెగువుబాడదు బాధ తగిలినగాని।
యిరుగింట్ల పొరుగింట్ల కెప్పుడుజనదు।
జారకాంతలతోడి సఖ్యంబు గొనదు.
అత్తమామలమాట కడుగెత్త వెరచు।
చిత్తంబులోహరి జింతింపుచుండు।
పరమ పండరిపాండు రంగాయటంచు।
నిరతంబు ప్రార్థించు నెంతయుభక్తి।
పండరిపురవాస పరమ దయాళో।
ఖండితాఖిలపాప కాసరుకార।

మధుదైత్య సంహార దధిభాండ చోర।
వదననిర్జితచంద్ర వరగుణ సాంద్ర।
సనకాదిముని స్తోత్ర సన్నుతపాత్ర।
కనకాద్రి నగధీర కామినీమార।
సలలిత మందార దాసచకోర।
కలితగాన వినోద కమలాధినాథ।
కరుణించుమనిసఖ్య కాంతతానెపుడు।
కరుణాకరుని పాదకంద్వయముల్ దలచు।
వలనొప్పగా దాను జలమాడువేళ।
సలలితంబుగజీర సవరించువేళ।
కన్నులకజ్జలం బులుదీర్చువేళ।
యన్నంగ తిలకంబు నెగిదిద్దువేళ।
పొలుపొప్ప జడయందు పువ్వులుంచువేళ।
బహువిధాన్నంబులు బచరించువేళ)
యహరహంబును యాది దేవునిదలచు।
పండరిపురవాస పాలించుమనుచు।
నండజయానతా సతిభక్తి వేడు।
పాండురంగని భామ పలుమారు దలచి।
పండరిపురిబోవ పయనమయి నిలచు।
యివ్విధంబున సఖ్య యెంతయు భక్తి।
నివ్వటిల్లగ పండరీశుని దలువ।

జూచి సహింపక స్నుషౌని జాల।
యేచుచూ నన్నపానాదులు నిడక।
కష్టపెట్టుచునున్న కలికియావంత।
నిష్ఠురంబు బల్కకెంతయుభక్తి।
ననయంబు తనబుద్ధి హరియందు నిల్పి।
యన్యచింతలులేక యవయవంబులనూ।
తనయింటి పనులలో వగిలింపజేసి।
మనసెల్ల హరిలోన మగ్నంబుజేసి।
వనిత తానొకనాడు వాకిలియలుక।
గని యత్త మొత్తగా దనమది జలచి।
చిత్తంబు హరిపదముని జేర్చి యున్నట్టి।
యుత్తమసతిగని యోర్వగా లేక।
లలన యలుకచునుండు వలువనుదీసి,
సలలితముగను నిల్లలుక లేదనుచు।
నక్కకెంతయు బాధ సలుపుచునుండు।
యక్కటికముబూన కత్తయేవేళ,
జలము దేబోయెడి జలజాక్షి పాత్రి।
కలయకదూటిడి యతివను దిట్టు,
సరసాన్నపానముల్ సరగున నిడక।
పరమపాతకియత్త బాధలుపరచు,
యిన్నపాపవులనున్న యింతులుగూడి,

పొంగుచువచ్చియూ పాపోత్మ్రగాంచి,
కోడలనిదిషేమి కొమ్మ్రగోచాల,
'నాడిపోసెదవన వారలదిట్టు!
కోడలిసక్కను గొట్టుచునుండు,
వీడని యధికార వేగంబుచేత,
మామభర్తయుగూడి మగువను నెప్పుడు.
బాములొనర్త్రుగు పసుపబాపలను,
యిట్టియిక్కట్లను యింతిసహించి,
దిటముతో,మదినినీ తీరుగనెంచు
వీరునాపై పేరిమ వారకజూప,
శ్రీరమాధవుమదిని జితింపమరతు,
గానని దేమేలు గానున్నదనుచు,
మానకతనలోన మగువ యూహించి,
మోహామెల్లను బాసి మోక్షార్థియగుచు
శ్రీహరిదలచితా చింతలువిడుచు
యీవిధంబగు శ్రమ కెంతయు నోర్చి,
నేవిధంబులస్వామి వేడెడుదాని,
సఖులెల్లజూచియూ సతికిట్లు లనిరి
సుఖమును మాటయో సుదతినీవెరుగ
వకటనీతలిదండ్రి లాప్తులులేరొ
యొకసారినినుజూడ యువిదరారేల,

పాకుంకుపురమేది వనితెయటన్న
వారికిట్లనిబల్కె వనజాయతాక్షి,
తండ్రిపేరడిగితే తప్పకవినుము,
పండరినాథుండు పాండురంగండు,
తల్లిపేరడిగితే తరలాక్షివినుము,
యల్లభక్తులకల్ప వల్లిశ్రీలక్ష్మి,
వారిజాక్షిరో విను వాసంబునూరు
వసపంజరంబుగో వనిత నిజంబు,
వారికి శ్రీకుంకు వసుధలోసుతలు,
వారిలో నేనొక బాలనూయమ్మ,
యేలనోననుగాన కిసుమంత మరచి,
రోలల నామణి యచటికినేగు,
పాంధులగలరేని పణతిగోనాదు,
బంధనమురిగింతు బాపగయనుచు
యనితనవాతఁల నాపక్కబాయి
వనితలకెరిగించె వాత్సల్యముగను,
యిటులకొన్నిదినంబు లేగినపిదప,
పటుతరంబునవచ్చె బ్రహ్మోత్సవంబు,
మరినాషాఢమాస శుక్లపక్షమున,
పరమపండరి క్షేత్ర వరమహోత్సవము,
వేడుకజాతంగ వేగమెజనులు

యాడుచుయాసక్యూ భాయిమందిరము,
తోవ్రవనుజనియట కావలనున్న,
తోవ్రగల్గినయట్టి తోటలోపలను,
కొందరు సఖ్యముల్ కొమరొప్ప జేయ,
కొందరు భక్తులు గోవిందు వేడ,
యిట్టివేళల యందు యిందీవరాక్షి,
గట్టిగతన చేత గడవనుబూని
వలనొప్పవనము లోపలను కాసార
జలముదెచ్చుటకై జనియెను వేగ,
యందున గల భక్త బృందంబు గాంచి
వందనములు జేసి వనిత మోదమున,
కరమందు నున్న సుందరమయిన బిందె,
నరగున యటువైచి సఖియతా భక్త
వరులగూడి శ్రీహరి బాడి యాడి
పరవశంబయి మేను పణాతికంతంత
ఆనంద బాష్పముల్ అతిధారగాగ,
మేనున పులకలు మొల్లవనెగయ
భజనజేయుచునుండ భక్తులుగూడి
గజరాజగామిని గృహమును మరచి
యపుడు తనవెంట నేతెంచినట్టి,
రెమొప్పులకుప్పగారా యువిదవెమొప్త,

గృహమునకేగియా గతిదల్చి నంత
సుహహా యికేమాయె ననియుత్తమామ
తమకుమారునిజూచి తగనిట్టులనిరి
క్రమముగా నిదిజెప్ప కథవినుమయ్యా
నీపత్ని పండరి పురికేగునట్టి
పాపులమష్టులవు భక్తులగూడి
శ్రీపతి భజనతా జేయుచున్నట్టి
లీలజరించు నింతులుగలరె
కులమున కపకీర్తి కలికితా దెచ్చె
యిలనపకీర్తిబో నెలనాగనీవు
ఫలితంబుగబోయి చయ్యనదెమ్ము
యనుచు దెల్పిననాత డతివేగమేగి
కనితన పత్నిని గదసితా కోప
మునజడబట్టితా మూర్ఖతనీడ్చి
చెంపలువేయుచు చెలినింటికడకు
గొంపోయెనిదిచాల తెంపరియనుచు
యెలపండరీపురి బ్రహ్మోత్సవములు
మెలనాగబోవును మెంతయుభక్తి
పదునయిదు దినములు బాగుగానింక
వదలకజరుగును వైభవంబవట
గావున స్తంభాన గట్టుచేమేలు

యీవనితసటంచు నెంతయుద్ధలచి।
తలిదండ్రులగూడి దగవిచారించి।
మెల్లన స్తంభాన మెలతనుగట్టి।
బాధించిరి శమనుని భటులచందమున।
బాధకెంతయనోర్చి పణితా భక్తి।
నేపేశనీశుని నెదనమ్మియుండె।
యావల బ్రహ్మోత్స వారంభమునను।
హరిహాయ బ్రహ్మరుద్రాది దేవతలు।
బరువడి దివ్యవిమానము లెక్కి।
పండరిబ్రహ్మోత్స వంబుజూడంగ।
పాండురంగని శేవ బాగుగజేయ।
వచ్చియుండిరిచాల ముచ్చటగాను।
నచ్చట గలయట్టి యఖిల భక్తులను।
సంతోషమునను తంబురలు మీటుచును।
నెంతయుభక్తి నాట్యములు సల్పుచును।
పరమ పురుషాయని ప్రస్తుతింపుచును।
బరమభక్తునిపాండు పతిగొల్చుచుండిరి।
యిచ్చటనక్కాబా యెంతయుభక్తి।
వచ్చెరిత్రనిమది జాలబ్రార్థించె।
జయభక్తమందార జయమహోద్ధార।
జయనిత్య కళ్యాణ జయజగత్రాణ।

జయపద్మదళనేత్రి జయనీలగాత్రి।
జయకరుణాపాంగ జయకీర్తిసాంద్రి।
జయపాపసంహార జయశుభాకార।
జయబాహుబలధుర్య జగదేకవీర్య।
జయభోగశుత్రాను జయగుణోద్దామ।
జయరమాహృదయేశ జయచిత్ప్రకాశ।
యనినినుకొని సూడ యలవియేనాకు।
ననుకరుణించక నాపాలిదేవ।
యనినన్ను దాకర వీరపురమునన్।
దనుపార్థనముజేయ దయతోడ శౌరి।
తనకాంతరుక్మిణి గనియిట్లు లనియె।
వనితశ్రీకరవీర పురమునన్న।
ఘనముయిన భక్తితో నినకాంచి నన్ను।
యనయంబు ప్రార్థించు చున్నదిదాని।
యుక్తహామంబు మొనరు హతిబాధ ననున।
చిత్తంబు నాపయిని జేర్చియేవేళ।
నన్ను జూడగ గోరె నళినాక్షినాన।
సన్నిధికిని జేర్చి సఖయగోయిపుడే।
యనెరుక్మిణితోడ నాపాండువిభుడు।
పనిబూనిబల్కితా పండరివనలి।
పరగనుత్సవము రేపనగనా రాత్రి।

కంపీరపురి జేరి నరివేషమూని।
సక్కుతా నివశించు నిక్కమునేగి।
మక్కువతో మందిరము కడనిలచి।
తనకరంబున కవాటంబు దట్టుచును।
వినయాన నిట్లనె వెలదివినంగ।
అమ్మలారా పాండురంగని కిపుడు।
బ్రహ్మోత్సవంబగు నిమ్ముగనటకు।
నెవ్వరయిననుజూడ నేతెంతురాయనుచు।
నవ్వనజాక్షుడు యతిప్రీతి నడుగ।
నమ్మాయమారితోడ ననెయెనాసక్కు।
యమ్మనే పండరి కరిగెద ననిన।
మానక స్తంభాన మగడునన్ గట్టె।
యనిభాష్మధారలు యవనిపై గురియ।
వనిత చింతింపునా వనజాక్షు డపుడు।
పనిబూనియిట్లని పణతితో బల్కె।
కదలక నన్నుయా కంబానగట్టె।
ముకముతో పండరి పురిజేరవమ్మ।
యనుచునాసుందరి పెనుబంధమూడ్చి।
వనజాక్షునపుడుతా వనిత యల్లుండె।
వదలక యానాటి యుపయుంబునందు।
మదనజనకుని గాంచి మరిసక్కు యనుచు।

యత్తమామలు పెక్కు గతులు దూరగను।
[illegible]త్తరిహారిసక్కు బాయియట్లుండె।
యన్నగపది యేను దినములనుంచి।
యన్నంబెరుంగదీ యతివగాపుసను।
[illegible]ృతిబొందగలదని మతిలోనదలచి।
[illegible]తిగాంచికరుణతో పతియిట్టులనియె।
[illegible]టుమీద పెద్దల మటుమాయజేసి।
[illegible]టుబోకయుండుమా యతివయనంగ।
[illegible]పటనాటకధారి కపటంబుబూని।
[illegible]పియుంచుచున్నట్లు తలయూచగానే।
[illegible]శంబులనుయూడ్చి పతియేగెనంత।
[illegible]సు దేవుడుతన హృదయంబునందు।
[illegible]యోచించెనిట్లని యూహాలేపార।
[illegible]చెర్యలనుజూడ నాతితాగోరె।
[illegible]పమానియిపుడ దృశ్యంబైతినేని।
యుపకీర్తిపాలగు నాసతిసక్కు।
యనిమదియోచించి యంబుజోదరుడు।
[illegible]యానపనులెల్ల వేడ్కతోదీర్చి,
[illegible]కంబులనొనర్చి పతికత్తమామ,
[illegible]కమనంబున నింపుతోబెట్టి,
మగువతా భుజియించి పగలనుమాని,

మగనియొద్దను జేరి తగుభక్తితోడ
పాదపద్మంబులు బాగుగా నొత్తి,
సేదదేర్చెనుసక్కు చెలివలెహరియు,
తదనంతరముసక్కు బాయితానేగు,
యదనునహరికీర్త నంబుజేయుచును
పండరిచేరెను నిండువేడుకను,
యండజయాన తానేగుచుత్రోవ,
మందారజంబీర మరువకవకుళ,
కుందనింబకదంబ కురువకాశోక,
పున్నాగహింతాల పెలుచయినమంచి,
సన్నజాజులుమల్లె చామంతిలతలు,
పలుతెరంగులగూయు పక్షిజాతములు,
యలయకధ్వనిచేయు నళికులంబులను
గనుగొనియుల్లాసి కాంతతాబలికె
వసజోదరునిగను వాంఛలుప్పొంగ,
తనదుదివ్యోదరాంతరమందు సకల,
వనజభవాండముల్ వహియించువాడు
పరమకైవల్య బంధురయోగిచిత్త,
సరసిజంబులనెపుడు జెరియించువాడు,
తనువేడుభక్తుల దైవారగాచి,
యనయంబుమోక్ష ప్రాప్తులజేయువాడు

నివశించుపండరి నిలయమచ్చోట,
కావలనెంతటగ్గలు యనతిదూరంబు,
వినియెదదెల్పరే వేడ్కతో మీరు
ఘననికుంజములార కరుణతో నిపుడు
యనిబల్కియతివతా హరిమోసపుచ్చి,
జనెననియూహించి చెలియిట్టులనియె,
జీమూతగానరే దివ్య చారిత్రు,
రామామనోహరు రమణీయగాత్రు,
వేదంబగానవే వేదాంతవేద్యు,
నాదిదేవునిహరి నచ్యుతునజుని,
కౌశికగానవే కాంచనచేలు
కౌశికార్చితపాద కమలజుహరిని,
యనిభక్తిచేతన్మ యత్వంబునొంది,
గిన్నదెల్లనుహరిగా దోచిమరల
గాకున్నయటులయిన గాంత యూహించి।
హూనకకాసార మరుభూములందు।
దిరుగుచునచ్చోట దవిలిచరించు।
వరమృగపక్షుల వనితతాగాంచి।
శ్రీకుంజరములార సింగంబులార।
శూకరభల్లూక శరభంబులార,
కాకఘూకములార కలహంసలార।

కోకిలతతులార కోకంబులార।
శుకశారికమయూర పికవేణులార।
సకలాంతర్యామి సత్ప్రభునీశు।
యకలంకుగానరా యనికాననంబు।
ప్రకటితంబుగదాటి పణతితానేగ।
తెలతెలవారె దిక్కులు తెల్లనయ్యె।
పలుతెరంగులగూసె పక్షిజాతములు।
గగనకామినిదాల్చు ఘనమైనరత్న।
నగయనంగను వెల్గె నభమునరవి।
యుదయమహామార్గాన దరుణితానే।
బరగపండరిపుర వరమునచేరి।
గుంపుగురిపులుజేరి కోర్కెతోహరిని।
యింపుతోభజయించె విప్రపుంగవుల।
పద్మాసనంబున బరగగూర్చుండి।
పద్మాక్షునుతులు తప్పకసేయువారి।
కరములుముకుళించి కన్నులుమూసి।
చిరభక్తిభజనలు జేసెడువారి।
చనిచనిముందర సద్భక్తవరుల।
గనుగొనిమదిలోన కదుసంతసిల్లి।
తప్పకసాష్టాంగ దండంబులిడుచు।
యప్పురిమధ్యను యలరారునట్టి।

దేవళంబునుజేరి తోయ్యాలిభక్తి।
భావజజనకుని ప్రార్థించెనిట్లా।
ఆదినారాయణ వేదాంతవేద్య।
మాధవశ్రీహరి మంజులగాత్ర।
సంకర్షణాచ్యుత శంకరవినుతా।
పంకజనాభ గోపాలసర్వేశ।
సహజనిర్మలగాత్ర సత్యస్వరూప।
అహిరాడశయన విహంగతురంగా।
ఆదిసోమకుడు వేదములు మ్రుచ్చిలగా।
మాధవమత్స్యావ తారమైనీవు।
జలనిధిజొచ్చి సోమకునటుజంపి।
యిలవేదములు నజునకిచ్చితివీవే।
అమరాసురులుగూడి యబ్ధినిదరుప।
విమలేంద్రకూర్మమై వెలసితివీవే।
ధరణియల్లనుచాప నగజుట్టుచుండా।
వరహామైదనుజుని వధియించితీవే।
పరమభక్తుడు ప్రహ్లాదుండువేడ।
నరమృగమై యసురునిద్రుంచితీవే।
పరగవామనుడవై బలినొద్దకేగి।
ధరణిమూడడుగులు దానంబువేడి।
దానవుధరణికి ద్రొక్కితివీవే।

మానకఖలులెల్ల మహినిండఁగాంచి।
పరశురాముండవై పరగజన్మించి।
నరవరులను నిర్వని యొక్కమారు।
చెండాడినట్టి ప్రచండుడవీవే।
దండిగా రాక్షసుల్ ధరనెల్ల నిండి।
మునులనుసురలను మునసిబాధింప।
యినకులంబునబుట్టి జనకుని యాజ్ఞ,
కాననంబునకు కర్కితోనేగి,
మానకదనుజుల మడియించితీవే,
వసుదేవదేవకి సుతుడవైపుట్టి,
యసురులజంపిన యాహరివీవే,
బుద్ధరూపముదాల్చి పురవరస్త్రీల,
బుద్ధులుహరియించ బౌద్ధుండవీవే
కలియుగమందలి ఖలులనడంప
కల్కిరూపముదాల్చు ఘనుడవునీవే
భువిస్థావరములు జంగములునునీవే,
యవనియాకాశంబు యబ్ధులునీవే
నినుగొనియాడంగ నేనెంతదాన,
ననురక్షింపవే నాపాలిరంగా,
యిల్లువాకలినీవె ఇష్టులునీవే
తల్లిదండ్రియు గురుదైవమునీవే,

దీపితంబుగనునా దేహమ్ముండగను।
నీపాదసేవనే నెడబాయదేవా।
సనమలనిన్నునీ జన్మ్రవిడచి।
పావలుచుకరవీర పురముకేబోవ।
యతిభక్తిపరవశమై మేనుమ వడక।
చనువుసహరికి సాష్టాంగంబు జేసి।
పదముల పైబటు బాష్పాంబువిడచె।
పదములంబుగభక్తి జనులెల్లబాగడ।
అప్పుడాగుడినుండు అర్చకులెల్ల।
తప్పక ప్రీతము దయతోడ జూచి।
బాపలబిలపించి పణాతినావలకు।
నేపుడగోనిపోయి రెల్లరుగూడి।
కరవీర పురమున కల్కినెసంగు
వరబ్రాహ్మగోత్రముల్ వద్దనుజేరి
జలగుచుభీమా జలంబులయందు,
యల ప్రేతమును స్నానమాడించిమించి,
తిరువణిశ్రీ చూర్ణ మరయంగబెట్టి
కరమరుదుగను సంస్కారముల్ జేయ,
బ్రిహ్మరథలబుపై ప్రేతంబునుంచి
బ్రాహ్మణుల్ పండరి పురిచుట్టుదిప్పి,
వరభీమ తీరాన వనితనుదించి,

సరలిగనగ్ని సంస్కారముల్ జేసి,
ఆసాధ్వీమణివస్త్ర భూషణంబులును
భూసురుల్ తమవెంట పొలుపొప్పగొనుచు
వరపండరిని బాసి వేగంబజనిరి,
కరవీరపురిసక్కు గతిదెల్పగోరి,
పాదులేగినవనంత పద్మదళాక్షి
శ్రీరుక్మిణిల్లని చింతించెనదిని
యెన్ని దినములేగ పన్నగశయను
డెన్నగరాజ్ఞాయె నేలకోయనుచు,
మదినెంచిచూడగా వదలకసక్కు
మందిరంబుసదాను మగువయున్నంది,
సేవజేయువిధంబు చెలితానుగాంచి,
భావంబునను చాల పరితపించుచును
ఆ నేశముఖమునా అఖిలభక్తులను,
భావించి యిట్లని రమణితాబల్కె
పండరినాథుండు భక్తికిజిక్కి
దండిగసక్కింట దక్కియున్నాడు,
యత్తమామయుపతి నతివబాధింప
వృత్తలపడుచుతా నొనరంగనేగి
పక్కబంధనములు జెయ్యగ నూర్చి
యక్కడ నున్నాడు యాతివపైప్రీతి,

యనుచు నవ్వాక్యంబు లతివరా దర్శి,
వనజాక్షు డిటువచ్చు వలనునెరిగింతు
వినుడని యిట్లని వినుపింపదొడగ,
అనఘాత్ములార మీరందరు వేగ,
యలస్మశానము కేగియస్త్రులనెల్లా,
కలయంగ గాంచి కర్ణముకడ నిడనా,
యంగనయస్త్రులు యలరుచుపాంసు,
రంగరంగాయని రయమున బల్కు
నవిహారి సన్నిధి కరయంగ దెచ్చి।
యువిదరూపముగాను యొనరించి భక్తి,
భజనలు జేసిన పణతి జీవించి,
నిజమందిరము కేగు నిటువచ్చు హరియు।
అనియిట్లు రుక్మిణి యాజ్ఞ నిడంగ
జనిప్రేత భూమిని చెలియహస్తులను.
గనిచెవి చెంతను గ్రమ్మర నిడనా
వనితహస్తులుహరి వర్ణించె నిట్లా
వేదానవేద్యనీ పాదంబులెపుడు,
నాధామన్ననమ్మి తచ్చుతరంగా,
యింక ముందున నేను నెరిశేయుపాప,
బృందంబు బాపి యింపొందనన్నేలు,
కన్నదోనులనెల్ల నన్నుదోరియకను,

విన్నపమాలించి వేగరక్షించు।
దాసానుకూలనన్ గాసిబెట్టకను।
దోసంబులెల్లను దొలగించిగావు।
యనిభజించెదుసక్కు అస్త్రులన్నియును।
పనిబూనిభక్తులు పరగంగనేరి।
రంగనిసన్నిధి పొంగుచునిడియూ।
సంగీతములపాండు రంగనివేడా।
కమలగర్భునిగన్న ఘనుడుయావేళ।
కమలాక్షిసక్కుకు గ్రక్కునప్రాణ।
ములనొసంగియుభక్త ముఖ్యులనెదుట।
నిలిపినవారంత నిశ్చేష్టులగుచు।
పలువిధంబులపాండు సతినుతియించి।
యలనాగతాలేచి యంతయుభక్తి।
భజనజేసెనుపాండు రంగా యటంచు।
యచటివారలుజూచి హాశ్చర్యమొంద।
యంతశ్రీరుక్మిణి యెంతయుప్రేమ।
కాంతామణినిజూచి ఘనముగాబల్కె।
కమలాక్షినీవు యిక్కడకేగుదెంచి।
యమరేంద్రవంద్యుని యర్చించిభక్తి।
దేవేశనిన్నుయీ దేహముండగను।
నేను విడువగజాల నిక్కమీమాట।

యనుచువైరాగ్యాన యతివబల్కితివి।
ఘనపాండుపతిమోలిల గావుననిపుడు।
శపదమీడేరె మరుజన్మంబు గలిగె।
చపలాక్షి పురికీవు సరగునజనుము।
యని వచించినలక్ష్మి ఘనమృదూక్తులను।
వనజాక్షియాలించి ఘనమయినభక్తి।
కరయుగంబులమోడ్చి కల్కికిమ్రొక్కి।
పరమభక్తులకు జోహారులొనర్చి।
కరవీరపురికేగ గ్రక్కునకదలె।
పరమేశ్వరునిపాండు పతిభజింపుచును।
నీపదంబులసేవ నేడునాకబ్బె।
యాపదలనుబాసె యమితదయాళో।
యని వినుతింపుచు యతివతానేగ।
కనకాంబరుడుగంగ ఘటముచేబూని।
సలలితంబగు కృష్ణ సరసకునరిగి।
జలజాక్షుడునుసక్కు సంధించిరచట।
మాయలహరిసక్కు బాయికిట్లనియె।
పోయివచ్చితెపాండు పురికీవుబ్రీతి।
రంగనిమనసార రమణిరోగంటే।
మంగళకరమై మగువ యొప్పినదే।
యనిహరుసక్కును వడుగనిట్లనియె।

మానసహరునితో మగువయాసక్త।
ధరనీదుదయచేత తరుణికోవినుమా।
పరగ బ్రహ్మోత్సవము పండిరిగంటి।
బరువడియిటువలే ప్రతివత్సరంబు।
మరువకయంపు మా మగువరోయనుచూ।
హారి పదంబులకునూ యతివసాష్టాంగ।
మెరిగిలేవకయున్న మురహరిపేరిను।
శ్రీరయుగంబులుజూచి కలికి నియెత్తి।
వరమూపమనుమాని వనజాక్షుపంతా।
ప్రత్యక్షమయి నిలచె పడతికక్కైదుట॥

సమాప్తము.



సుందరుల మందారము!! **హిందూసుందరి** రమణుల యాదరణము!!!



ఇది ప్రత్యేకము స్త్రీలకొరకు ప్రచురింపఁబడు మాసపత్రిక. విదుషీమణియగు శ్రీమతి మొసలికంటి రామా బాయమ్మగారు దీనికి సంపాదకురాలు. ఇందు పాతివ్రత్యము, దైవభక్తి, గృహిణీ ధర్మములు, శిశుపోషణము, గృహనిర్వాహక విధులు మొదలయిన స్త్రీకర్తవ్యంబులోపయుక్తములగు విషయములు పండితులగు నారీమణులచే వ్రాయఁబడుచుండును. పురాణకథలు, నవీన చరిత్రలు, పరిహాసనములు, పద్యములు, ఉపన్యాసములు, సాధ్వీమణుల జీవితము, ఇందు విశేషముగనుండును. కుట్టుపనులు నేర్చుకొనువిధము, పూలచెట్లపెంచుతీరు, ఉపాధ్యాయుఁడక్కరలేకుండ విషయము బోధపడునట్లు సరసముగా బొమ్మలతో వ్రాయఁబడును. మంగళహారతులు, కీర్తనలు, పాటలు, మొదలగునవి యుండును. ఈవిషయమా విషయమననేల అతివలకత్యంతావశ్యకములగు అన్ని విషయములిందుండును. చదువునేర్చిన ప్రతిస్త్రీ చేతనుండవలసినది.

చందాపద్ధతులు.

చందాదారులకు సం॥కి పోష్టేజితో	2రూపాయిలు.
అభిమానులకు సం॥కి	5రూపాయిలు.
పోషకులకు సం॥కి	10రూపాయిలు.

 వలయువారు

మేనేజరు

సత్తిరాజు సీతారామయ్య

హిందూసుందరి ఆఫీసు కంతేరు.

కంతేరు బ్రాంచిపోష్టు కృష్ణా.